మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 9
పేజీలు : 3

గురువారం 24 జులై, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




# ఆపరేషన్ సిందూర్

## 29న పార్లమెంటులో చర్చ

**టి మీడియా,జులై 23,-న్యూఢిల్లీ:**

పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై ఈనెల 29న పార్లమెంటులో ప్రత్యేక చర్చ జరగనుంది. 16 గంటల సేపు చర్చ జరిపేందుకు పార్లమెంట్ బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు సమాచారం.కీలకమైన 'ఆపరేషన్ సిందూర్' అంశంపై ప్రధానమంత్రి ఉభయసభలు, దేశాన్ని ఉద్దేశించి మాట్లాడాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ మాట్లాడే అవకాశం ఉందని తెలుస్తోంది. తన జోక్యంతోనే ఇండియా–పాకిస్థాన్ మధ్య కాల్పుల విరమణ జరిగిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పదేపదే ప్రకటించుకోవడంతో విపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి. అసలు ఎలాంటి ఒప్పందం జరిగిందని ప్రశ్నిస్తున్నాయి.

### ట్రంప్ 25 సార్లు చెప్పారు: రాహుల్

భారత్–పాక్ మధ్య కాల్పుల విరమణకు తానే ఒప్పించానని ట్రంప్ ఇప్పటివరకూ 25 సార్లు చెప్పారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలిపారు. దీనిపై కేంద్రం వివరణ ఇవ్వాలని పార్లమెంటు ప్రాంగణంలో బుధవారం నాడు మీడియాతో మాట్లాడుతూ అన్నారు. దేశ భక్తులమని చెప్పుకుంటున్న వారు సమాధానం చెప్పకుండా తప్పించుకుని తిరుగుతున్నారని, ప్రధాని దీనిపై కనీసం ఒక్క ప్రకటనా చేయలేదని అన్నారు. 'ఇది తన పనేనని ప్రకటన చేయడానికి ట్రంప్ ఎవరు? ఇది ఆయన పని కాదు. ప్రధాని ఇంతవరకూ స్పందించకపోవడం వాస్తవం' అని పేర్కొన్నారు.

# తెలంగాణలో కుండపోతగా వానలు



**కరీంనగర్, వరంగల్ జిల్లాలు అతలాకుతలం?**

**లోతట్టు ప్రాంతాల్లోని పంట పొలాల్లోకి వరద నీరు**





**టి మీడియా,జులై 23,హైదరాబాద్ బ్యూరో :** వరుణాగ్రహానికి రాష్ట్రం తడిసి ముద్దవుతోంది. పలు చోట్ల కుంభవృష్టి వానతో వాగులు, వంకలు పొంగిపొర్లుతుండగా మరికొన్ని చోట్ల ఇళ్లలోకి నీరు చేరి ప్రజలు నానా తంటాలు పడుతున్నారు. ఎడతెరపి లేని వర్షాలకు భారీగా వరదలు రావడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. తూర్పు, పశ్చిమ ద్రోణి ప్రభావంతో రాష్ట్రంలో ఇవాళ రేపు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని సూచించింది.రాష్ట్రంలోని పలు జిల్లాల్లో జోరు వానలు కురుస్తున్నాయి. భారీ వర్షానికి వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. ములుగు జిల్లా వెంకటాపురంలో అత్యధికంగా 25.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లిలో 14.4 సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా మణుగూరులో 12.8 సెంటీమీటర్లు, సూర్యాపేట జిల్లా మామిళ్లగూడెంలో 11.5 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైనట్లు వాతావరణశాఖ ప్రకటించింది.

### పొలాల్లోకి భారీగా చేరుతున్న వరద నీరు

వరంగల్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి. రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురిసిన భారీవర్షానికి లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. చెరువులు అలుగు పారుతున్నాయి. వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో పలు చోట్ల రహదాలకు కోతలు ఏర్పడి పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. లోతట్టు ప్రాంతాల్లోని పంట పొలాల్లోకి భారీగా వరద నీరు చేరుతుంది.

### నిలిచిన రాకపోకలు

హనుమకొండ జిల్లా పరకాల రెవెన్యూ డివిజన్ వ్యాప్తంగా తెల్లవారుజాము నుంచి ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. వర్షాలతో చెరువులు కుంటల్లోకి భారీగా వరదనీరు చేరుతుంది. వర్షం కారణంగా ప్రజలు ఇండ్లకే పరిమితమయ్యారు. మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. మున్నేరు, ఆకేరు, పాకాల వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. గార్ల మండల శివారులో లోలెవల్ బ్రిడ్జిపై నుంచి పాకాల ఏరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో గార్ల మండల కేంద్రం నుంచి మద్దివంచ, రాంపురం గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. పులిగుట్టతండా, కొత్తతండా, రాముతండా, హెూల్యతండాలకు వాహన రాకపోకలు నిలిచాయి.

**తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు :** కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా వర్షాలు దంచికొడుతున్నాయి. ప్రధానంగా కరీంనగర్‌లోని లోతట్టు ప్రాంతాల్లోకి వరదనీరు పోటెత్తింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారులపైకి చేరిన వాననీటితో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

### తప్పిన ప్రమాదం

ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ములుగు జిల్లా వాజేడు మండలం వెంకటాపురం గ్రామంలోని బోగత జలపాతం ప్రమాదకరంగా ఉప్పొంగుతుంది. పై నుంచి భారీస్థాయిలో బొగతకు వరద నీరు చేరడంతో ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుంది. జలపాతం ఉప్పొంగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసిన పోలీసులు జలపాత సందర్శనకు ఎవరిని అనుమతించట్లేదు. భారీ వర్షాలకు మంగపేట మండలం రమణక్కపేటలో ఇల్లు కూలింది. ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన : ఎగువ ప్రాంతంలో రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి హైదరాబాద్ జంట జలాశయాలకు నీటిని అందించే మూసీ నదిలో నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఇప్పటికే జంట జలాశయాలలో నీటిమట్టం పూర్తి స్థాయికి చేరుకున్న నేపథ్యంలో పైనుంచి భారీగా వరదనీరు చేరుకోవడంతో నీటిని దిగువ ప్రాంతాలకు వదిలే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇలాగే ఎడతెరిపి లేకుండా వర్షం కురిస్తే ఈసీ, మూసీ నదులలో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉందన్నారు. జలాశయాల దిగువ ప్రాంతంలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.

**తమను ఆదుకోవాలని కోరుకుంటున్న ప్రజలు :** మెదక్ జిల్లాలో గత రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి హవేలీ ఘనపూర్ మండలంలోని ఓ వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. దీంతో దూప్‌సింగ్ తండాకు రాకపోకలు నిలిచిపోయాయి. ఏటా ఇదే తంతు సాగుతుందని స్థానిక ప్రజలు చెబుతున్నారు. గత ప్రభుత్వం 2021లో 3కోట్ల రూపాయల వ్యయంతో ఈ వాగుపై వంతెన నిర్మాణ పనులు ప్రారంభించింది. కానీ గుత్తేదారులు మధ్యలోనే వదిలేశారు. అధికారులు గుత్తేదారులకు నోటీసులు అందించినప్పటికీ స్పందన లేదు. బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని పలుమార్లు తండావాసులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించిన స్పందన లేదన్నారు. ప్రతి వానాకాలం ఇదే తరహాలో రాకపోకలు నిలిచిపోతున్నాయని తెలిపారు. తక్షణమే వంతెన నిర్మాణం చేపట్టి తమను ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

### ఎల్లో హెచ్చరికలు జారీ

**నిర్మల్,** నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సిద్దిపేట హనుమకొండ వరంగల్ జనగాం, మహబూబాద్, ఖమ్మం, వికారాబాద్ మహబూబ్?నగర్? జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈమేరకు ఆ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసింది.

# ఉపరాష్ట్రపతి రేసులో ఆరుగురు

- మళ్లీ గవర్నర్‌కే పదవి దక్కుతుందా
- పొలిటీషియన్లను వరిస్తుందా?



**టీ మీడియా, జులై 23, ఢిల్లీ బ్యూరో:** జగదీప్ ధన్‌ఖడ్ ఆకస్మిక రాజీనామాతో ఉపరాష్ట్రపతి పదవి ఖాళీ అయింది. ఆయన రాజీనామాకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆమోదం లభించడంతో ఇప్పుడు కొత్త వైస్ ప్రెసిడెంట్ ఎన్నిక ప్రక్రియను ఎన్నికల సంఘం మొదలుపెట్టింది. ఈ క్రమంలో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరన్న దానిపై చర్చ జరుగుతోంది. అయితే వైఎస్ ప్రెసిడెంట్ రేసులో ప్రధానంగా ఆరుగురి పేర్లు వినిపిస్తున్నాయి. అందులో సీఎం, గవర్నర్లు, ఎంపీలు ఉన్నారు. ఉపరాష్ట్రపతి రేసులో ఉన్న ఆ ఆరుగురు ఎవరు? వారి పేర్లే ఎందుకు వినిపిస్తున్నాయి?

### మొదటి అవకాశం బిహార్‌కేనా?

ఈ ఏడాది అక్టోబరు – నవంబర్?లో బిహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. బిహార్ అసెంబ్లీ ఎన్నికలపై ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక ప్రభావం ఉంటుందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఈ క్రమంలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిత్వాన్ని మొదటగా పరిశీలించేది బిహార్ నుంచే అన్న ఉహాగానాలు జోరుగా వినిపిస్తున్నాయి. బిహార్ నుంచి ప్రధానంగా రెండు పేర్లు వినిపిస్తున్నాయి. అవే బిహార్ సీఎం నీతీశ్ కుమార్, జేడీయూ ఎంపీ, ప్రస్తుత రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్. వీరిలో ఒకరికి వైస్ ప్రెసిడెంట్ పదవి దక్కొచ్చనే ప్రచారం జరుగుతోంది.

### నీతీశ్ కుమార్ పేరు

బీజేపీ ఉప రాష్ట్రపతి అభ్యర్థి రేసులో నీతీశ్ కుమార్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆశ్చర్యకరంగా బిహార్‌కు చెందిన బీజేపీ ముఖ్య నేతలు నితీశ్ కుమార్‌ను ఉప రాష్ట్రపతి చేయాలని బహిరంగంగానే అంటున్నారు. నీతీశ్ దేశానికి వైస్ ప్రెసిడెంట్ అయితే బిహార్‌కు గర్వకారణమని రాష్ట్ర మంత్రి, బీజేపీ నేత ప్రేమ్ కుమార్ వ్యాఖ్యానించారు. నితీశ్ ఉపరాష్ట్రపతి అయితే దాన్ని బిహార్ అదృష్టంగా భావిస్తామని రాష్ట్రానికి చెందిన బీజేపీ ఎమ్మెల్యే హరిభూషణ్ ఠాకూర్ బచౌల్ అన్నారు. అయితే ఈ ఆఫర్ నీతీశ్ అంగీకరించే అవకాశాలు చాలా తక్కువే. జేడీయూ నేతలు సైతం నీతీశ్ రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటారని తేల్చిచెబుతున్నారు.

### కుమారుడికి డిప్యూటీ సీఎం

?: ఈసారి బిహార్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత తమ పార్టీ నేతను సీఎం చేయాలనే లక్ష్యంతో బీజేపీ ఉందని ఆ పార్టీకి చెందిన కీలక నాయకులు బహిరంగంగానే అంటున్నారు. నీతీష్ రాష్ట్ర రాజకీయాల్లో ఉండగా బీజేపీ అభ్యర్థి సీఎం కావడం అసాధ్యం. అందుకే నీతీశ్?ను ఒప్పించేందుకు బీజేపీ వ్యూహాత్మంగా పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఇందుకోసం నీతీశ్?ను ఉపరాష్ట్రపతి చేసి, అతని కుమారుడు నిశాంత్ కుమార్?ను డిప్యూటీ సీఎం చేసే అవకాశాలూ లేకపోలేదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. బిహార్‌లోని బీసీ, ఈబీసీ వర్గాల ఓటర్లు ఎన్‌డీఏ కూటమి వైపు నిలవడానికి ప్రధాన కారకుడు నీతీశ్ కుమార్ అని, ఎన్నికల ముంగిట ఆయన్ను బలవంతంగా దూరం చేసుకోవడానికి ఎన్‌డీఏ కూటమి అస్సలు సాహసించదని ఇంకొందరు పరిశీలకులు తెలిపారు. నీతీశ్ ఒక్కసారిగా బిహార్ రాజకీయాలకు దూరమైతే, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ, ఈబీసీ వర్గాలన్నీ లాలూ ప్రసాద్ యాదవ్, తేజస్వి యాదవ్‌ల వైపు మొగ్గు చూపే అవకాశాలు ఉంటాయన్నారు. అలా జరగాలని బీజేపీ కోరుకోదు. అందుకే నీతీశ్ కుమారుడి రాజకీయ భవిష్యత్?కు సంపూర్ణ హామీ, ఆయన్ను సెంటిమెంట్?తో ఒప్పించేందుకు బీజేపీ పెద్దలు ప్రయత్నించే అవకాశాలు మెండుగా ఉన్నాయని పరిశీలకులు అంటున్నారు. అయితే ఈ ప్రతిపాదనకు నీతీశ్ ఏమేరకు ఒప్పుకుంటారనేది అనుమానమే.హరివంశ్ నారాయణ్ సింగ్: నీతీశ్ కుమార్ పార్టీ అయిన జేడీయూ నుంచి ఎంపీ, ప్రస్తుతం రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా ఉన్న హరివంశ్ నారాయణ్ సింగ్ కూడా ఉపరాష్ట్రపతి రేసులో ఉన్నారు. జేడీయూ రాజ్యసభ ఎంపీ కావడం ఈయనకు పెద్ద అడ్వాంటేజీ. ప్రధానమంత్రి నరేంద్రమోదీకి హరివంశ్ నారాయణ్ సింగ్ అత్యంత సన్నిహితంగా ఉంటారు. 2020 అసెంబ్లీ ఎన్నికల తర్వాత నీతీశ్ కుమార్ ఎన్డీయే నుంచి బయటకు వచ్చిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి హరివంశ్ నారాయణ్ సింగ్ ప్రధాని మోదీ చాలా దగ్గరగా ఉంటున్నారు. నీతీశ్ తిరిగి ఎన్డీయేలోకి వచ్చిన తర్వాత కూడా నీతీశ్‌తో కానీ, జేడీయూ పార్టీతో ఆయనకు మంచి సంబంధాలు లేవనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ క్రమంలో హరివంశ్ నారాయణ్ సింగ్?ను ఎంపిక చేయడం ద్వారా జేడీయూ అభ్యర్థిని ఎంపిక చేసినట్లు అవుతుంది, అలాగే, అతను బిహార్ కాబట్టి అది కూడా ఒక ప్లస్ పాయింట్ అవుతుంది. అన్నింటికి మించి ప్రధాని మోదీకి అత్యంత సన్నిహితుడు కావడం బీజేపీకి మరింత కలిసొచ్చే అంశం.

బిహార్ కోటాలోనే గవర్నర్ ఆరిఫ్ మహ్మద్ ఖాన్కేంద్ర ప్రభుత్వానికి విధేయులుగా ఉన్న పలువురు గవర్నర్ల పేర్లను కూడా ఉపరాష్ట్రపతి పోస్టుకు పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఈ కేటగిరి నుంచి ప్రముఖంగా వినిపిస్తున్న పేరు ఆరిఫ్ మహ్మద్ ఖాన్. ఈయన ప్రస్తుతం బిహార్ గవర్నర్‌గా ఉన్నారు. అంతకుముందు కేరళలో ఐదేళ్ల పాటు గవర్నర్‌గా సేవలు అందించారు. హిందూ పురాణాలు, గ్రంథాలపై అవగాహన కలిగిన స్కాలర్‌గా ఆరిఫ్‌కు బీజేపీలో మంచి గుర్తింపు ఉంది. ముస్లిం వర్గానికి చెందిన ఈయనను ఉప రాష్ట్రపతి చేస్తే, ముస్లిం ఓటర్లు పెద్దసంఖ్యలో ఉన్న బిహార్‌లో కలిసొస్తుందనే అంచనాతో ఎన్‌డీఏ కూటమి పెద్దలు ఉన్నారట. ఆరిఫ్‌కు వైస్ ప్రెసిడెంట్‌గా అవకాశమిస్తే, దేశవ్యాప్తంగా ఇతర రాష్ట్రాల్లోనూ తమకు కలిసొస్తుందని బీజేపీ భావిస్తోందట. గతంలో ఏపీజే అబ్దుల్ కలామ్‌ను రాష్ట్రపతిగా చేసిన ట్రాక్ రికార్డు బీజేపీకి ఉంది. అలాగే, ఆర్‌జేడీ అధినేత లాలూతో ఆరిఫ్‌కు సాన్నిహిత్యం ఉంది. అందుకే 2024లో బిహార్ గవర్నర్ కాగానే, తొలుత పట్నాలోని లాలూ ప్రసాద్ యాదవ్ నివాసానికి ఆయన వెళ్లారు. ఒకవేళ ఆరిఫ్ పేరును ఉపరాష్ట్రపతి పదవికి ఎన్‌డీఏ కూటమి ప్రతిపాదిస్తే, ఆర్‌జేడీ కూడా మద్దతిచ్చే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం ఆరిఫ్ బీజేపీలో ఉన్నందున, బీజేపీ మద్దతు ఎలాగూ ఉంటుంది.

### ఆలెఫ్టినెంట్ గవర్నర్‌ను వరిస్తుందా?

ఇటీవలే దిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. దిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ వీకే సక్సేనాతో ఆప్‌కు ఏర్పడిన వివాదం కూడా బీజేపీ గెలుపునకు, ఆప్ ఓటమికి ఒక కారణంగా విశ్లేషకులు చెబుతున్నారు. ఆప్ సర్కారు తీసుకున్న అనేక నిర్ణయాలను తన విచక్షణాధికారలతో లెఫ్టినెంట్ గవర్నర్ తోసిపుచ్చిన సందర్భాలు ఉన్నాయి. నిధుల


మిగతా 3లో..

## బీసీ రిజర్వేషన్ బిల్లు

# అడ్డుకొంటున్న కేంద్రం

### -మిగతా పక్షాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి - సీఎం రేవంత్ రెడ్డి

**టీ మీడియా, జులై 23,న్యూఢిల్లీ:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30లోగా నిర్వహించాలని నిర్ణయించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లను కేంద్రం ఆమోదిస్తేనే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ కుల గణన విజయవంతంగా నిర్వహించామన్నారు. బీసీ కుల గణనతో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఈ సర్వే ద్వారా 3.55 కోట్ల మంది వివరాలు సేకరించామని తెలిపారు.గత వందేళ్లుగా వాయిదా పడిన కుల గణనను నెల రోజుల్లోనే పూర్తి చేశామని వివరించారు. తెలంగాణ అసెంబ్లీలో రెండు తీర్మానాలు చేసి పార్లమెంట్‌కు సైతం పంపామని ఆయన గుర్తు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించామన్నారు. స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపామని తెలిపారు. కానీ ఈ బిల్లులను ఆమోదించకుండా జాప్యం చేస్తోందంటూ కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా నిప్పులు చెరిగారు.ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతోపాటు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమై.. కుల గణన, రిజర్వేషన్లపై చర్చిస్తామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం రాహుల్ గాంధీ ద్వారా కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. అలాగే మిగతా పక్షాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. కేంద్రం మెడలు వంచి అయినా సరే బీసీ రిజర్వేషన్లు సాధిస్తామని ప్రకటించారు. అలాగే పార్లమెంట్ ఉభయ సభల్లోని కాంగ్రెస్ ఎంపీలను కలిసి.. వారికి సైతం ఈ రిజర్వేషన్లపై వివరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.అయితే బీసీ రిజర్వేషన్లపై తెలంగాణలోని బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వాదన వింతగా ఉందన్నారు. మీరు ఇచ్చిన హామీలను మీరే అమలు చేసుకోవాలంటున్నారని.. అంటే కాంగ్రెస్, బీజేపీకి వేర్వేరు రాజ్యాంగాలు ఉంటాయా? అంటూ సందేహం వ్యక్తం



మిగతా 3లో..

## బిహార్‌లో లక్ష మంది

# ఓటర్లు మిస్సింగ్..

### -రెండ్రోజులే గడువు




**టీ మీడియా, జులై 23,-పాట్నా:** బిహార్‌లో ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో సుమారు లక్ష మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని వెల్లడైంది. ఎస్ఐఆర్ ఎక్సర్‌సైజ్‌కు మరో రెండ్రోజులే ఉండగా, దాదాపు 15 లక్షల మంది ఓటర్లు ఇంకా తమ ఎన్యూమరేషన్ దరఖాస్తులను సమర్పించ లేదని ఎన్నికల కమిషన్ బుధవారంనాడు తెలిపింది.ఎస్ఐఆర్ తొలి దశ దాదాపు పూర్తికావచ్చిందని, ఇంతవరకూ 7.17 కోట్ల ఓటర్లు తమ ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించారని ఈసీ తెలిపింది. 20 లక్షల మంది మృతిచెందగా, 28 లక్షల మంది శాశ్వాతంగా వలస వెళ్లిపోయారని, 7 లక్షల మంది ఒకటి కంటే ఎక్కువ ప్రాంతాల్లో ఎన్‌రోల్ చేసుకున్నారని, లక్ష మంది అన్‌ట్రేసబుల్ ఉన్నారని, 15 లక్షల ఫారాలు రిటర్న్ కాలేదని తెలిపింది. ఎస్ఐఆర్ మొదటి ఫేజ్ పూర్తికాగానే ఆగస్టు 1న ముసాయిదా ఎన్నికల జాబితాను విడుదల చేస్తామని తెలిపింది.ముసాయిదా ఓటర్ల జాబితాలో ఏదైనా పొరపాట్లు ఉంటే ఓటర్లు కానీ, రాజకీయ పార్టీలు కానీ తమ అసెంబ్లీ నియోజకవర్గంలోని సంబంధిత ఈఆరోఓ (ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్)ను కానీ, ఏఈఆర్ఓ (అసిస్టెంట్ ఈఆర్ఓ)వద్ద కానీ తమ అభ్యంతరాన్ని దాఖలు చేయవద్దని ఈసీ తెలిపింది. అర్హులైన వారు ఎన్నికల జాబితాలో పేర్లు లేకుంటే తమ క్లెయిమ్స్‌ను సెప్టెబర్ 1లోగా సమర్పించాలని కోరింది. ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించిన వారి పేర్లు ముసాయిదా ఎన్నికల జాబితాలో ఉంటాయని తెలిపింది. ఎన్యూమరేషన్ ఫారాల్లో ఎవరైతే మొబైల్ నెంబర్లు ఇచ్చారో వారికి మెసేజ్‌లు పంపుతామని వివరించింది.

# కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు

- మాజీ ఎంపీ నామ
- యువతకు మార్గదర్శి



**టీ మీడియా, జులై 23, ఖమ్మం :**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, యువ నేత, మాజీ ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని (జూలై 24) పురస్కరించుకొని, బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో రాష్ట్ర ప్రజల కోసం, యువతకు ఉపాధి అవకాశాల కల్పన కొరకు, పరిశ్రమలు, ఐటీ రంగం, మున్సిపాలిటీ అభివృద్ధిలో కేటీఆర్ విశేష కృషి చేశారని కొనియాడారు. ప్రత్యేకంగా ఐటీ రంగంలో తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపిన నాయకుడిగా ప్రశంసించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలతో మమేకమై, రాష్ట్ర సాధన కోసం అహర్నిశలు శ్రమించిన వ్యక్తిగా గుర్తుచేశారు. ఆయన అంకితభావం, కార్యదీక్ష, ప్రజల పట్ల నిబద్ధత ఓ అసాధారణ నాయకుడిని తీర్చిదిద్దిందన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ ఏడాది కూడా ఆయన అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో భాగంగా కేసీఆర్ కిట్ల పంపిణీ, రక్తదాన శిబిరాలు, మొక్కల నాట్లు, హరితహారం, అన్నదాన కార్యక్రమాలు జరగడాన్ని అభినందించారు. రాబోయే రోజుల్లో కేటీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ మరింత బలపడుతుందని ఆశించారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల సమస్యలపై గళమెత్తే ధైర్యమైన నాయకుడిగా ఆయన కనిపిస్తారని పేర్కొన్నారు. సమస్యలపై పరిష్కార దిశగా ఆలోచించగల నైపుణ్యం ఆయనకు ప్రత్యేకత అన్నారు. భవిష్యత్తులో మరిన్ని బాధ్యతలు చేపట్టి, దేశవ్యాప్తంగా తెలంగాణ ప్రతిభను చాటాలని ఆకాంక్షించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ ఘన విజయం సాధించాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. యువతకు మార్గదర్శిగా, మార్గనిర్దేశకుడిగా నిలిచిన నేతగా కేటీఆర్‌ను అభివర్ణించారు. ఆయన చేపట్టే ప్రతి కార్యక్రమం ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా ఉంటుందని నామ అభిప్రాయపడ్డారు. తండ్రి కేసీఆర్ మార్గంలో తెలంగాణ అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్న నాయకుడిగా కేటీఆర్ అని పేర్కొన్నారు. ప్రజల ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఆయనతోనే ఉంటుందని తెల్పుతూ, కేటీఆర్‌కి దీర్ఘాయుష్, మంచి ఆరోగ్యం, విజయవంతమైన రాజకీయ జీవితంతో ముందుకు సాగాలని ఆ దేవుడిని ప్రార్థిస్తున్నాను అని నామ తెలిపారు.



# రికార్డు సృష్టించిన మహాలక్ష్మీ..

## 200 కోట్ల మంది మహిళలకి ఉచిత బస్సు



**-టీ మీడియా, జులై 23,హైదరాబాద్:** తెలంగాణలో మహాలక్ష్మీ పథకం మరో మైలు రాయిని చేరుకుంది. ఈ పథకంలో భాగంగా 200 కోట్ల మంది మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి మంగళవారం ట్విట్టర్ వేదికగా స్పందించారు. బుధవారం రేవంత్ రెడ్డి కేబినెట్‌లోని పలువురు మంత్రులు స్పందించారు.

**తుమ్మల నాగేశ్వరరావు స్పందిస్తూ..**

మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు ఆర్టీసీ బస్సులో సుఖవంతంగా, సురక్షితంగా ప్రయాణిస్తున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఖమ్మం బస్టాండ్ వేదికగా మహాలక్ష్మి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం తుమ్మల మాట్లాడుతూ.. ఈ పథకాన్ని ఉపయోగించుకొని మహిళలు ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగుతున్నారన్నారు.ప్రభుత్వం కష్టాలలో ఉన్నప్పటికీ ఎన్ని ఇబ్బందులు ఎదురైనప్పటికీ ఈ పథకాన్ని సమర్థవంతంగా నిర్వహించేందుకు రేవంత్ ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పారు. ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో ఈ మహాలక్ష్మి పథకాన్ని ప్రారంభించామని పేర్కొన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా సాక్షిగా మహాలక్ష్మి పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో అమలు జరుపుతున్నామని వివరించారు. మహిళలందరూ ఎంతో సంతోషంగా.. ఎంతో ఆనందంగా ఉన్నారని ఆయన హర్షం వ్యక్తం చేశారు.ఈ ఏడాదిలో రూ. 6,700 కోట్లు మహాలక్ష్మీ పథకానికి నిధులు కేటాయించామని తెలిపారు. ఆర్టీసీ మూతపడుతుందన్న ప్రచారం జరుగుతున్న సమయంలో ఈ సంస్థను బతికించేందుకు ఈ పథకం అమలు చేస్తున్నామన్నారు. ఈ మహిళామణుల చిరునవ్వులే మాకు శ్రీరామ రక్ష అని అభివర్ణించారు. మహిళల దయతో ఆశీర్వాదంతో ఈ ప్రభుత్వం ఏర్పడిందన్నారు. పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో సైతం ఈ ఉచిత బస్సు పథకం అమలు చేయాలని చూస్తున్నారన్నారు.రేవంత్ పాలన మాకు కావాలంటూ పక్క రాష్ట్రాల ప్రజలు సైతం కోరుకుంటున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు జరుపుతున్న పథకాలు.. ఇతర రాష్ట్రాలు సైతం ఆదర్శంగా తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. ఖమ్మం బస్టాండ్‌ను ఆదర్శవంతమైన బస్టాండ్‌గా నిర్మించేందుకు గతంలోనే ప్రణాళిక రూపొందించామని గుర్తు చేశారు. ఇక్కడే మల్టీ ఫ్లెక్స్‌లు, ఫుడ్ కోర్టులు ఉండేలా అప్పటిలో ప్రణాళిక రూపోందించి.. ఆనాటి ముఖ్యమంత్రిని తీసుకువచ్చి శంకుస్థాపన చేయించానన్నారు.

అలాగే గతంలో బైపాస్ నిర్మిస్తుంటే తనను హేళన చేశారని చెప్పారు. ఈనాడు ఆ బైపాస్ రోడ్డే ప్రధాన రహదారిగా మారిందని వివరించారు. మున్నేటిపై రెండో బ్రిడ్జి నిర్మించామన్నారు. త్వరలోనే హైదరాబాద్ కేబుల్ బ్రిడ్జిని తలదన్నే విధంగా ఈ కేబుల్ బ్రిడ్జి నిర్మాణం చేయిస్తున్నట్లు వివరించారు. అభివృద్ధి చెందిన ఖమ్మంలో హిందు, ముస్లిం, క్రిస్టియన్ అందరూ అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలనేదే తన కోరిక అని ఆయన పేర్కన్నారు.నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి న్యూఢిల్లీలో మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా మహిళల ప్రయాణం చేసే అవకాశాన్ని తెలంగాణ ప్రభుత్వం కల్పించిందని చెప్పారు. నేటితో రాష్ట్ర వ్యాప్తంగా 200 కోట్ల జీరో టికెట్లను ఆర్టీసీ జారీ చేసిందని గుర్తు చేశారు. మహిళలు డబ్బులు లేకుండా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం చేస్తున్నారన్నారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 661 కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణం కారణంగా.. పర్యాటక శాఖతోపాటు రాష్ట్రంలో ఆదాయ మార్గాలు సైతం పెరిగాయన్నారు. ఈ పథకం విజయం కావడంతో.. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ఎంపీ మల్లు రవి కృతజ్ఞతలు తెలిపారు.

**స్పందించిన మంత్రి పొన్నం.**

మహాలక్ష్మీ పథకం విజయవంతం కావడానికి కృషి చేసిన ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందనలు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా బస్సుల్లో వెళ్తున్నారన్నారు. ఉచిత బస్సు పథకాన్ని మహిళలు బాగా ఉపయోగించుకుంటున్నారని చెప్పారు. ఉద్యోగాలు, దేవాలయాలు, షాపింగ్‌లకు ఎక్కడికి వెళ్లాలన్న ఉచిత ప్రయాణ సౌకర్యం పని చేస్తుందన్నారు. గత పదేళ్లలో ఆర్టీసీని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేశారని మండిపడ్డారు. ఆర్టీసీ ఉంటుందా? అనే పరిస్థితులు కల్పించారంటూ బీఆర్ఎస్‌పై నిప్పులు చెరిగారు. ప్రస్తుతం ఆర్టీసీ నష్టాల నుండి లాభాల్లోకి వస్తుందన్నారు. కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నాం.. నియామకాలు చేపడుతున్నామని చెప్పారు. గత 10 సంవత్సరాల్లో ఆర్టీసీ ఉద్యోగుల పైసలు వాడుకున్న పరిస్థితి ఉందని.. ప్రస్తుతం వారి డబ్బులు చెల్లిస్తున్నామని వివరించారు. సంస్థ పరిరక్షణ ప్రయాణికుల సౌకర్యం ఉద్యోగుల సంక్షేమం నినాదంతో ఆర్టీసీ ముందుకు పోతుందని స్పష్టం చేశారు.ఆర్టీసీలో ఉచిత ప్రయాణంతో పాటు బస్సులకు యజమానులను చేయడమే లక్ష్యంగా మహిళా సంఘాలకు ప్రభుత్వం బస్సులను కొనుగోలు చేసిందని వివరించారు. ఇటీవల 150 బస్సులకి రూ. కోటి చెక్కులు సైతం అందజేశామన్నారు. గతంలో 45 లక్షల మంది ప్రయాణం చేస్తే ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారని చెప్పారు. 60 శాతమున్న ఆక్యుపెన్సి ఇప్పుడు 97 శాతంకి పెరిగిందని సంతోషం వ్యక్తం చేశారు.ఆర్థిక విధ్వంసం తరువాత ఇప్పుడిప్పుడే కోలుకుంటోందని పేర్కొన్నారు. ఆర్టీసీకి ఈ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ రోజు 97 బస్సు డిపోలు 324 బస్ స్టేషన్లలో 200 కోట్ల మహిళలు ఉచిత ప్రయాణం చేయడం ద్వారా రూ. 6680 కోట్లు విలువైన ప్రయాణాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు నిర్వహిస్తున్నామని వివరించారు.

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పందన..**

ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 2023, డిసెంబర్ 9న ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామన్నారు. 200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణికులు రూ. 6680 కోట్లు ఆదా చేసుకున్నారని.. వారికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. మునిగి పోతున్న పడవ ఎందుకు ఎక్కుతారని ఆ రోజు అన్నారని.. ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లోకి వచ్చిందని చెప్పారు.మునిగిపోతున్న పడవ కాదు లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ ఆర్టీసీ అని అభివర్ణించారు. 200 కోట్ల మహిళా ప్రయాణికుల ఛార్జీలు రూ. 6680 కోట్ల ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించిందని వివరించారు. భవిషత్‌లో కూడా మీ ఛార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తుందని స్పష్టం చేశారు. వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసే స్థాయికి ఎదిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసిందని స్పష్టం చేశారు.

## సీనియర్ జర్నలిస్ట్ ను పరామర్శించిన

### ౧ డాక్టర్ బండి విజయకుమార్, ఎంవి రమణ

**టీ మీడియా, జులై 23, వనపర్తి బ్యూరో :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఖాజా పాషా వాహనంపై గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసిన విషయం మనకు తెలిసినదే. బుధవారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయకుమార్, ఫెడరేషన్ మహబూబ్నగర్ జిల్లా ఉపాధ్యక్షులు సుకుమార్, ట్రెజరర్ వేణు, తో పాటు మహబూబ్నగర్ జిల్లా సూర్య స్టాఫ్ రిపోర్టర్ మహమ్మద్ అలీముద్దీన్ , వార్తపవర్ తెలుగు దినపత్రిక, మిత్ర న్యూస్ ఛానల్ సీఈఓ ఎడిటర్ పబ్లిషర్ యం వి రమణ, తదితరులు షాద్ నగర్ లో ఖాజా బాషా నీ కలిసి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ బండి విజయకుమార్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టు వాహనంపై దాడి చేసిన దుండగులను గుర్తించి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటువంటి దాడులు భవిష్యత్తులో కొనసాగితే తీవ్ర పరిణా మాలు ఉంటాయని ఆయన హెచ్చరించారు.



## డబుల్ బెడ్రూమ్ కాలనీలో

# సౌకర్యాలే లేవు

### అఖిలపక్ష ఐక్యవేదిక డిమాండ్



**టీ మీడియా, జులై 23, వనపర్తి బ్యూరో :**ప్రజలకు ఇళ్లు కట్టిచ్చినట్టు చెప్పుకుంటున్న ప్రభుత్వం, ఆ ఇళ్లలో జీవించేందుకు అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించక పోవడాన్ని అఖిలపక్ష ఐక్యవేదిక తీవ్రంగా ఖండించింది. రోడ్డు వెడల్పు బాధితులుగా తమ ఆస్తులు కోల్పోయిన వారికి చిట్యాల శివారులో కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ కాలనీలో సుమారు 600 కుటుంబాలు అసువులు బట్టలేపే స్థితిలో ఉన్నాయని తెలిపింది. కష్టాలు అన్నీ కలిపి కాల్వలా ప్రవహిస్తున్నాయి. ఈ కాలనీలో పలు ప్రధాన సమస్యలు పులను తీవ్రంగా వేధిస్తున్నాయి.మెయిన్ రోడ్డుకు కలుపుబాటుగా రహదారి లేకపోవడంతో వర్షాలు పడితే బురదకుండలు, గుంతలే మార్గమవుతున్నాయి. వృద్ధులు, పిల్లలు కింద పడిపోతున్నారు. ప్రజలు నిత్యం ప్రమాదాల నడుమ జీవించాల్సి వస్తోంది.దాదాపు 20 బ్లాకులకు పైగా ఏ మాత్రం మంచినీటి సౌకర్యం. లేదు. ప్రజలు ఎక్కడి నుంచో గలూన్లతో నీరు తెచ్చుకునే పరిస్థితి.పాములు తిరుగుతున్నాయి. పిల్లల్ని బయటకు వదలలేని పరిస్థితి. పరిశుభ్రత లేక ఆవాసాలు రోగాల చెరలోకి జారిపోతున్నాయి.వనపర్తి మున్సిపాలిటీ పరిధిలో ఉన్నా, ఇక్కడి ప్రజలకు కనీస అవగాహన, పట్టింపు లేకుండా ప్రవర్తిస్తున్న ప్రభుత్వాన్ని, అధికార యంత్రాంగాన్ని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇది నివాసం కాదు. నరకం ఈ పరిస్థితులపై స్పందించిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, డబుల్ బెడ్ రూమ్ సొసైటీ అధ్యక్షుడు సర్దార్ ఖాన్ మాట్లాడుతూ ఇల్లిచ్చిన చాలు కాదు.జీవించేందుకు మార్గాలివ్వాలి. ఈ ప్రజలు ప్రభుత్వంపై నమ్మకంతో తమ ఆస్తులు కోల్పోయారు. ఇప్పుడు వీరిని అదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే!వెంటనే లింకు రోడ్డును నిర్మించాలి. కాలనీలో ఉన్న పొలుషన్, పిచ్చిమొక్కల తొలగింపు, తాగునీటి సదుపాయం కల్పించాలి. శాశ్వత పరిష్కారాల కోసం మున్సిపల్, రెవిన్యూ అధికారులు కాలనీని సందర్శించి చర్యలు తీసుకోవాలి. కాలనీలో నివసిస్తున్న కుటుంబాలకు రెగ్యులర్ వైద్య సదుపాయాలు, విద్య, మెరుగైన రవాణా అందించాలి. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా నాయకులు' గోపాలకృష్ణ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, గౌనికాడి యాదయ్య, బీఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి సతీష్, బీఎస్పీ నాయకులు గంధం భరత్, రాము, డబుల్ బెడ్ రూమ్ కాలనీవాసులు, మహిళలు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నుండి చని పోకుండా చర్యలు

- ఉచితంగా సర్జరీ చేయించాలి
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**టీ మీడియా, జులై 23, వనపర్తి బ్యూరో :** వనపర్తి జిల్లాలో క్షయ వ్యాధి బారినపడి ఏ ఒక్కరు చనిపోకుండా క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి ప్రాథమిక స్థాయిలోనే వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్యశాఖ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు 408 క్షయ వ్యాధి పాజిటివ్ కేసులను గుర్తించడం జరిగిందని అదేవిధంగా క్షయ వ్యాధి వల్ల 12 మంది చనిపోవడం జరిగిందని చెప్పారు. ఇక మీదట ఏ ఒక్కరూ క్షయ వ్యాధితో చనిపోవడానికి వీలులేదని అందుకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు క్షయ వ్యాధి రోగులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాటరాక్ట్ శస్త్ర చికిత్స నిర్వహించే విధంగా అన్ని సదుపాయాలు ఉన్నాయని వైద్యులు సైతం ఉన్నారని అందువల్ల జిల్లాలోని క్యాటరాక్ట్ సమస్యతో బాధపడుచున్న వారందరికీ ఉచితంగా శాస్త్ర చికిత్స అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కంటి సమస్యతో బాధ పడుకున్న వాటిని కంటి వెలుగు ద్వారా గుర్తించడం జరిగిందని అట్టి జాబితా నుండి ప్రతి ఆశ కార్యకర్త నుండి క్యాటరాక్ట్ తో బాధపడుచున్న వారి 5 మంది జాబితా తీసుకొని వారిని పరీక్షించి అవసరం ఉన్న వారికి ఉచితంగా శాస్త్ర చికిత్స చేయించాలని ఆదేశించారు. వర్షాకాలం ఉన్నందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహిస్తూ వ్యాధులను కట్టడి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలల్లో వంటలు చేసే వారికి వైడల్ పరీక్షలు చేయించాలని, ఎవరికైన పాజిటివ్ వస్తె వంట చేయకుండా వారం రోజుకు క్వారంటైన్ లో ఉంచి వైద్యం అందించాలని వైద్యులను సూచించారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పాము కాటు, కుక్క కాటుకు మందులు అవసరమైన మేరకు అందుబాటులో ఉంచు కోవాలని, అత్యవసరం అయినపుడు వెంటనే వైద్యం అందించేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. జిల్లా వైద్య అధికారి డాక్టర్ శ్రీనివాసులు, ఉప వైద్యాధికారి డాక్టర్ శ్రీనివాసులు, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ సాయినాథ్ రెడ్డి, డాక్టర్ పరిమళ, డాక్టర్ చైతన్య, ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ రంగారావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్లు తదితరులు పాల్గొన్నారు.

## కంటి ఆపరేషన్ కై ఆర్థిక సహాయం



**ఈ మీడియా ,జులై 23 ,చిన్నచింతకుంట:**మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింతకుంట మండల కేంద్రములో నివాసముంటున్న ఒంటరి మహిళ శ్రీమతి కావాలి నాగమ్మ కంటి ఆపరేషన్ కొరకు స్టానిక నాయకులు సి యాకోబు దృష్టికి తీసుకురావడంతో మద్దూరు మాజీ ఎంపీటీసీ సభ్యులు %వాపీ% ఫరూక్ స్పందించి సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఎస్ వెంకటేష్ మండల కో ఆప్షన్ మాజీ సభ్యులు జాకీర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.శేఖర్,జి.ప్రతాప్,అహ్మద్ , ఉంద్యల్ కథల్ తదితరులు పాల్గొన్నారు.


మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్

ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX

టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook


## బీసీ రిజర్వేషన్ బిల్లు

# అడ్డుకొంటున్న కేంద్రం

### -మిగతా పక్షాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి - సీఎం రేవంత్ రెడ్డి

చేశారు. కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ బీజేపీ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్లు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు సాకులు వెతుకుతున్నారంటూ ఆ పార్టీ నేతల తీరును ఎండగట్టారు.ముస్లిం రిజర్వేషన్లు తొలగించాక తెలంగాణ గురించి మాట్లాడాలంటూ బీజేపీ నేతలకు సూచించారు. ఇలాగే మాట్లాడితే తెలంగాణలో బీజేపీని ప్రజలు తుడిచి పెట్టేస్తారని జోస్యం చెప్పారు. బీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో చర్చ జరిగినప్పుడు.. బీజేపీ సహా అన్ని పార్టీలు ఏకగ్రీవ తీర్మానానికి మద్దతు ఇచ్చాయని గుర్తు చేశారు. రాజ్యాంగానికి లోబడే రిజర్వేషన్లు పెంచాలంటున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

ఆ పదవి బండారు దత్తాత్రేయకు..

ఉప రాష్ట్రపతి పదవి తెలంగాణ వ్యక్తికి ఇవ్వాలని కేంద్రాన్ని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. బండారు దత్తాత్రేయకు ఆ పదవి కేటాయించాలని కేంద్రానికి ఆయన సూచించారు. దత్తాత్రేయకు ఉపరాష్ట్రపతి పదవి ఇస్తేనే బీసీలకు న్యాయం జరిగినట్లు అవుతుందన్నారు.తెలుగు రాష్ట్రాలకు సరైన గౌరవం దక్కుతుందని అభిప్రాయపడ్డారు. దత్తాత్రేయను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటిస్తే.. తాను ఇండియా కూటమితో మాట్లాడతానని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ అపాయింట్‌మెంట్ ఇస్తే.. దత్తాత్రేయను ఉపరాష్ట్రపతి చేయాలని కోరతానని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## ఉపరాష్ట్రపతి రేసులో

# ఆరుగురు

వినియోగం విషయంలో ఆప్ సర్కార్?ను చాలా కట్టడి చేశారన్న వార్తలు అప్పట్లో వచ్చాయి. ఆప్ విషయంలో దూకుడు వెళ్లిన వీకే సక్సేనా కేంద్ర సర్కారు, ముఖ్యంగా ప్రధాని మోదీ దృష్టిలో పడ్డారు. అందుకే ఉపరాష్ట్రపతి పదవికి సక్సేనా పేరును పరిశీలిస్తారనే అంచనాలు వెలువడుతున్నాయి.


**ముగియనున్న జమ్ముకశ్మీర్ గవర్నర్ పదవీకాలం**

ఆర్టికల్ 370 రద్దు అయిన ఏడాది తర్వాత జమ్ముకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా మనోజ్ సిన్హా బాధ్యతలు చేపట్టారు. నాటి నుంచి కశ్మీరు పాలనలో తనదైన ముద్ర వేస్తూ ముందుకు సాగుతున్నారు. ఆయన పదవీకాలం ఈ ఏడాది ఆగస్టు 6తో ముగియనుంది. అందుకే మనోజ్ సిన్హా పేరును ఉపరాష్ట్రపతి పదవికి పరిశీలిస్తారనే టాక్ వినిపిస్తోంది. ఈయన గతంలో బీజేపీ జాతీయ కౌన్సిల్‌లో సభ్యుడిగా వ్యవహరించారు. ప్రధాని మోదీ తొలి కేంద్ర కేబినెట్‌లో కేంద్ర సహాయమంత్రిగానూ సేవలను అందించారు.

**శశిథరూర్‌కు సర్‌ప్రైజ్ ఛాన్స్?**

ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక విషయంలో బీజేపీ అనూహ్య నిర్ణయాన్ని తీసుకునే అవకాశాలూ లేకపోలేదు. కాంగ్రెస్ నుంచి ఎంపీగా గెలిచిన సీనియర్ నేత శశిథరూర్ పేరును ఈ పదవికి ప్రధానమంత్రి నరేంద్రమోదీ పరిశీలించే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. గతఏడాది కాలంగా కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉంటున్న శశిథరూర్, త్వరలోనే బీజేపీలో చేరుతారనే ఊహాగానాలు కూడా వెలువడుతున్నాయి. ఈ మధ్య కాలంలో బీజేపీ నాయకులు థరూర్‌కు మద్దతుగా మాట్లాడుతుండగా, కాంగ్రెస్ నాయకులు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. కొన్ని నెలల క్రితం కేరళలో జరిగిన ఒక బహిరంగ సభా వేదికపై, కేవలం థరూర్‌తో ప్రధాని మోదీ కరచాలనం చేశారు. అప్యాయంగా పలకరించారు. ఈవివరాలతో ట్వీట్ సైతం చేశారు. ప్రపంచ దేశాల్లో పర్యటించి ఆపరేషన్ సిందూర్ గురించి వివరించేందుకు ఇటీవలే కేంద్ర ప్రభుత్వం అఖిలపక్ష ఎంపీలతో కమిటీలను ఏర్పాటు చేసింది. వీటిలో ఒక కమిటీకి నేతృత్వం వహించే అవకాశాన్ని శశి థరూర్‌కు ప్రధాని మోదీ కల్పించారు. లోక్?సభలో స్పీకర్? అధికార పార్టీకి చెందినవారు ఉంటే, డిప్యూటీ స్పీకర్ ప్రతిపక్షాల నుంచి ఉండటం ఆనవాయితీ. అయితే మోదీ సర్కారు లోక్?సభలో డిప్యూటీ స్పీకర్?ను నియమించకుండా ఇప్పటికే అపవాదును మూటగట్టుకుంది. ఆ అపవాదును తొలగించేందుకు ప్రధాన ప్రతిపక్షానికి చెందిన థరూర్?ను వైస్ ప్రెసిడెంట్ చేసినా చేయొచ్చన్న ఊహాగానాలు వినిపిస్తున్నాయి. దీని ద్వారా రాజ్యసభలో ప్రతిపక్షాల దూకుడుకు చెక్ పెట్టొచ్చన ఆలోచనలో కూడా అటూ బీజేపీ నాయకత్వంతో పాటు ప్రధాని మోదీ ఉన్నట్లు సమాచారం.మొత్తం మీద ఈ ఆరుగురిలో ఎవరైనా ఒకరిని ఉప రాష్ట్రపతి పదవి వరిస్తుందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఈక్రమంలో ఎన్‌డీఏ కూటమిలోని అతిపెద్ద రాజకీయ పార్టీ అయిన బీజేపీ తీసుకునే నిర్ణయమే కీలకంగా మారనుంది

## 30 పడకల ఆసుపత్రి భూమి పూజ చేసిన మంత్రి



**టీ మీడియా ,జూన్ 23 ,కౌకుంట్ల:**దేవరకద్ర నియోజకవర్గం కౌకుంట్ల మండల కేంద్రంలో 30 పడకల ఆస్పత్రి నిర్మాణానికి, గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాల అదనపు తరగతి గదుల ప్రారంభోత్సవంలో పాల్గొని విద్యార్థులకు చెస్ బోర్డ్ లను అందజేసి, తదనంతరం కౌకుంట్ల మండలం ఇస్రంపల్లి గ్రామంలో ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర పశుసంవర్ధక %ఊ% యువజన, క్రీడల శాఖ మంత్రివర్యులు వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.